

6

గణనాథుడి వద్ద మహిళల కుంకుమ పూజలు..


# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం 30 ఆగస్టు 2025 పేజీలు : 10





## ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకోవాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిరికొండ పోలీస్ స్టేషన్ ఆక స్మిక తనిఖీ

2

## క్రీడోత్సవాలు యువతలో క్రీడా స్ఫూర్తిని

# పెంపొందిస్తాయి

**ఎంపీ గోడం నగే ష్, జిల్లా కలెక్టర్ రాజర్షి, ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం**



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 29, (ప్రజా జ్యోతి)**

క్రీడోత్సవాలు యువతలో క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంపొం దిస్తాయని అదిలాబాద్ ఎంపీ గోడం నగేష్, జిల్లా కలెక్టర్ రా జర్షి షా లు స్పష్టం చేశారు. ఆ దిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్ర వారం జాతీయ క్రీడోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. జా తీయ క్రీడా దినోత్సవం సంద ర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోని టిటిడి కల్యాణ మం డపం, ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలలో ప్రత్యేక కార్యక్రమా లు చేపట్టారు.టిటిడి కల్యాణ మండపంలో జరిగిన కార్యక్ర మంలో ముఖ్య అతిథులుగా ఎంపీ గేడెం నగేష్,జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని జ్యోతి ప్రజ్వ లన చేసి భారత గొప్పహాకీ క్రీ డాకారుడు మెజర్ ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం క్రీడలలో ప్ర తిభ కనబర్చిన ...మిగతా 2లో



## గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాల వల్ల మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రికి ఈ దుస్థితి

మంచిర్యాల, 29, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి )

## ఒక పక్క జిల్లాలో భారీ వర్షాలు మరోపక్క! జోరుగా సాగుతున్న ఇసుక రవాణా

**ఆసిఫాబాద్, క్రైం ప్రతినిధి ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)**

ఆసిఫాబాద్ జిల్లాలో ఒకపక్క భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇదిలావుండగా మరోపక్క నా.. రెబ్బెన మండలం గోలేటి క్రాస్, సిహెచ్ పి దగ్గర గల వాగు వద్ద జోరుగా ఇసుక రవాణా కొనసాగుతుందని, ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇసుక రవాణాను పట్టించుకోని అధికారులని, అధికారుల కనుసన్నల్లోనే దందా సాగుతోందని, ప్రజాసంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ఇసుక తరలిస్తున్న అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాలో రెండు రోజులపాటు భారీగా కురుస్తున్న వర్షాలకు కొట్టుకు వచ్చిన ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇసుక వ్యాపారులని తెలిపారు. అనుమతులు తీసుకోకుండా అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను రవాణా చేస్తున్నారని ఆరోపణలు తీవ్రస్థాయిలో వినిపిస్తున్నాయి. వాగులో వరద ప్రవాహం



ఉద్రిక్తంగా ఉన్న పట్టించుకోకుండా ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా!ఇప్పటికైనా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన ఎంపీ.

**బోథ్: ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**

ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ శుక్రవారం సోనాల మండలంలోని పలు బాధిత కుటుంబాలకు పరామర్శించారు. పార్డీ-కే గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం మరణించిన మాజీ ఎంపీటీసీ.మెస్రం భీమ్ బాయి కుటుంబాన్ని పరామ ర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను అడిగి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చింతల్ బోరి గ్రామంలోని కోరుట్ల పూజ, కంబ్లే సోపాన్ కుటుంబాలను సైతం పరామర్శించి మరణానికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎంపీ వెంట బీజేపీ బోథ్ మండల అధ్యక్షులు బోరే రవీందర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాటిపల్లి రాజు మాజీ రైల్వే బోర్డు మెంబర్ జీవీ రమణ, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు మాజీ పీఏసీఎస్ చైర్మన్ మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# క్రీడోత్సవాలు యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తాయి





(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం లో నిర్వహించిన కార్యక్రమం లో ఎంపీ గేడెంనగేష్, కలెక్టర్ రాజర్షి షా పాల్గొని,మేజర్ ధ్యా న్ చంద్ విగ్రహానికి పూలమాల లు వేసి శ్రద్ధాంజలి ఘటించా రు. ఈ కార్యక్ర మంలో ఎంపీ క్రీడా మహోత్సవం లాగిన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎంపి, కలెక్టర్ మాట్లాడు తూ ఈ కార్యక్రమాల వల్ల జి ల్లాలో క్రీడలకు ప్రోత్సహించే దిశగా ముందడుగు వేస్తాయ ని, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు తోడ్పడ తాయని అన్నారు. మేజర్ ధ్యా న్ చంద్ భారత హాకీ జట్లకు ఒ లింపిక్స్ లో మూడు బంగారు పథకాలు అందించి దేశ ఖ్యాతి ని ప్రపంచానికి పరిచయం చే శారనీ అన్నారు. ప్రతి సంవత్స రం ఆగస్టు 29 న జాతీయ క్రీ డా దినోత్సవాన్ని జరుపు కుం టామని, క్రీడాకారులు ఉత్సా హంతో పాల్గొంటారని, పోటీత త్వం, సహకారం, శారీరక శ్రే యస్సు యొక్క శక్తివంతమైన జ్ఞాపకార్థం. ఈ ప్రత్యేక రోజు క్యాలెండర్‌లో మాత్రమే కాదు, హాకీ మైదానంలో అతని మా య సామర్థ్యాలు ఒక దేశాన్ని మేల్కొల్పిన మేజర్ ధ్యాన్ చం ద్ వారసత్వానికి సంతోష కర మైన వేడుక అని పేర్కొన్నారు. ఈ సంవత్సరం థిమ్ జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరిం చుకుని, 'ఏక్ గంటా, ఖేల్ కే మై దాన్ మే' (ఒక గంట, ఆటస్థ లంలో) అనే థీమ్తో 'ఫిట్ ఇండి యా' ఉద్యమం మూడు రోజు ల పాటు దేశవ్యాప్తంగా కొన సాగనుంది. ఈ ఉద్యమం ఆగ స్టు 31 వరకు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి వైఎస్ ఓ శ్రీనివాస్, పార్థసార థి, అధికారులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, అనాలోచిత నిర్ణయాల వల్ల మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రి కి ఈ దుస్థితి

**మాతా శిశు ఆసుపత్రిని సందర్శించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

**మంచిర్యాల, 29, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి ,అనాలోచిత నిర్ణయాల వల్ల మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రికి నేడు ఈ దుస్థితి ఏర్పడడం బాధాకరమని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు . మంచిర్యాల గోదావరి నది పోటెత్తడంతో పక్కనే గోదావరి వరద బారి నుంచి మాతా శిశు ఆసుపత్రి లోని ముందస్తు చర్యల్లో భాగంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,పిల్లను ఆసుపత్రి నుంచి అధికారులు ఖాళీ చేయించడం తో శుక్రవారం మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రి ప్రాంతాన్ని అలాగే గోదావరి నది ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించి పరిశీలించారు .ఈ సందర్భంగా అయన గత పాలకులపై పలు విమర్శలు, ఆరోపణలు చేశారు . 20 కోట్లతో నిర్మించిన ఈ ఆసుపత్రి ఇప్పుడు పనికిరాకుండా పోతుందని, 2022 నుంచి ప్రతి ఏటా వర్షాకాలం వచ్చినప్పుడు వరదలో మునగడం తో మంచిర్యాల ఆస్పత్రికి వస్తున్న గర్భిణీ స్త్రీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, ఇపుడు కూడా పడుతున్నారన్నారు .ఇంత పెద్ద ఆసుపత్రి నిర్మించేటప్పుడు కనీసం సరైన స్థలం చూపెట్టకపోవడం గత ప్రభుత్వం నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు . ఇప్పటికే గత ప్రభుత్వంలో కట్టిన కాలేశ్వరం పనికిరాకుండా పోయిందని, ఇప్పుడు 20 కోట్లతో నిర్మించిన మంచిర్యాల ఆసుపత్రి కూడా ఖాళీ చేసి వెళ్లిపోయిన పరిస్థితి తలెత్తిందని, ఇలా అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజల సొమ్మును నిర్వీర్యం చేశరని అన్నారు . లక్షల కోట్ల నిధులను కమిషన్ల పేరుతో గత ప్రభుత్వం లో నాయకులు ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టారని, నాణ్యత లోపాలు పక్కనపెట్టి ఎక్కడ నిర్మించాలన్న సోయ కూడా లేకుండా పోయిందని, ఇలా ఈ దుస్థితికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపి అన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ఎత్తినప్పుడల్లా కింద ఉన్న మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల కారణంగా ఇలా మునిగిపోవడం జరుగుతుందని ,ఈ కాళేశ్వరం నిర్మించినప్పటి నుంచి మంచిర్యాలలో చాలా



ప్రాంతాల్లో కూడా కాలనీలు మునిగిపోతున్నాయని, కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఒక చుక్క నీరు పంట పొలాలకు అందించలేదు కానీ రైతులకు, ప్రజలకు మాత్రం నష్టమైతే మిగిలిస్తుందన్నారు .ఈ సందర్శనలో ఎంపి గడ్డం గడ్డం వంశీకృష్ణ తో పాటు మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ , సంబదిత వైద్య , పోలీసు ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు .



# ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకోవాలి

**పోలీస్ స్టేషన్ లో రికార్డుల ని ర్వాహణ సక్రమంగా ఉండాలి**

**పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యా దుల పట్ల గౌరవంగా వ్యవహరి స్తూ త్వరితగతిన బాధితులకు న్యాయం చేయాలి**

**విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ను సక్రమంగా నిర్వహించాలి**

**కోర్టు డ్యూటీ అధికారి విధుల ను పూర్తిగా పర్యవేక్షించాలి**

**మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ ప్రతిరో జు నిర్వహించాలి**

**రాత్రి సమయాలలో ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా తనిఖీ లు నిర్వహించాలి**

**బైండోవర్లు చేస్తూ నేర నియం త్రణ చర్యలు చేపట్టాలి**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిరికొండ పోలీస్ స్టేషన్ ఆక స్మి క తనిఖీ**

**సిరికొండ, ఆగష్టు 29, (ప్రజా జ్యోతి)**

గ్రామాలను సందర్శిస్తూ ప్రజల తో సంబంధాలను మెరుగు ప రుచుకుంటూ ఎలాంటి సమా చారాన్నైనా క్షణాల వ్యవధిలో తెలుసుకొని శాంతిభద్రత సమ స్యలు తలెత్తకుండా, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాల ను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు చేపట్టా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీఎస్ తెలిపారు. శుక్ర వారం సిరికొండ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సి బ్బందిని ఉద్దేశించి పలు సూచ నలు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్పీ తో ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్ పాల్గొన్నారు. మొదటగా పోలీ స్ స్టేషన్ ఆవరణను పరిశీలిం చి పరిశుభ్రతతో పోలీస్ స్టేషన్ నిర్వహణను ఉంచుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఉన్న వాహ నాల కేసుల వివరాలను సి బ్బందిని అడిగి తెలుసుకున్నా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల గౌర వంగా వ్యవహరిస్తూ వారి స మస్యలను త్వరితగతిన పరి ష్కరిస్తూ పోలీసుల పట్ల గౌర వాన్ని పెంపొందించే విధంగా వి ధులను నిర్వర్తించాలని సూ చించారు.పోలీస్ స్టేషన్ లో ఉ న్న ప్రతి ఒక్క రికార్డును పరిశీ లించి ఎప్పటికప్పుడు నవీకరి స్తూ ఎలాంటి పెండెన్సీ లేకుం డా పర్యవేక్షించాలని ఆదేశిం చారు. ముఖ్యంగా చోరీ కేసుల లో దర్యాప్తు వేగవంతం చేసి, దొంగలను పట్టుకుని బాధితు లకు తగు న్యాయం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నూతన పోలీస్ స్టేషన్ కావున సిబ్బంది అందరితో సరైన క్ర మంలో విధులను నిర్వర్తిస్తూ ఎలాంటి జాప్యం లేకుండా ని ర్వాహణ సక్రమంగా ఉండాల ని ఆదేశించారు. కోర్టు డ్యూటీ అధికారి తో ప్రతివారం సమా వేశం ఏర్పాటు చేసి కోర్టులలో స్టేషన్ కేసుల దర్యాప్తు వివరా లను ఎప్పటికప్పుడు తెలుసు కొని కేసుల నందు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూ చించారు. ముఖ్యంగా సాయం త్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ నిర్వహిస్తూ ఉండాలని సూచిం చారు. రానున్న లోక్ అదాలత్ నందు పెండింగ్ లో ఉన్న పేటీ కేసులను పూర్తి చేసే విధంగా కృషి చేయాలన్నారు. రాత్రి స మయాలలో పెట్రోలింగ్ నిర్వ హిస్తూ ఫింగర్ ప్రింట్ పరికరం ద్వారా తనిఖీలు నిర్వహించా లని దొంగతనాలను, నేరాలను అరికట్టడానికి ఈ చర్యలు కీల కంగా వ్యవహరిస్తాయి అన్నా రు. వీలైనంతవరకు సిబ్బందికి వారాంతపు సెలవులు కేటా యించేలా సిబ్బంది విధులు స రిచేయాలన్నారు. ముఖ్యంగా మండల పరిధిలో నేరాలకు ప్రో త్సాహం అయ్యే విధంగా ఉం డేటువంటి గుడుంబా తయారీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుం డా ఉండాలని, అవసరమైతే బైండోవర్ నిర్వహిస్తూ కట్టడి చేయాలని సూచించారు. పో గొట్టుకున్న మొబైల్ ఫోన్ బాధి తుల పట్ల అవగాహన కల్పి స్తూ, సీ ఈ ఐఆర్ ను పూర్తిస్థా యిలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఇచ్చోడ సీఐ బండారిరాజు, సిరికొండ ఎస్ఐ ఎస్. పూజ, సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.



# ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలి

## నాలుగు మండలాల అధికారుల రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాలు



ఖానాపూర్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి )

ఖానాపూర్ నియోజకవర్గం లో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు వరదలకు ఇబ్బందులకు గురైన గ్రామాలకు ప్రజలకు అధికారులు అప్రమత్తంగా ఉండి సేవ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్ అధికారులను ఆదేశించారు గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఖానాపూర్ నియోజకవర్గం లోని ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాలకు సంబంధించిన వివిధ శాఖల అధికారులతో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రివ్యూ నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పొంగిన చెరువులు వాగులు వంకలకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు సమీక్షించి వాటిని సరిహద్దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు విద్యుత్ సమస్యల పట్ల అధికారులు అప్రమత్తంగా పనిచేయాలన్నారు అలాగే గ్రామాల్లో పట్టణాల్లో గల రోడ్లు వర్షాభావం వల్ల చెడిపోయిన వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు వర్షాలకు శిథిలమైననిరు పెదలైన ఇండ్లను గుర్తించి జాబితాలు తయారుచేసి వాళ్లకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ మండల పరిషత్ అధికారులను ఆదేశించారు సదర్ మాట్ కడెం ప్రాజెక్టులపై పూర్తిస్థాయిలో శ్రద్ధ తీసుకొని నీటి ప్రవాహాలను గమనిస్తూ ఎప్పటికప్పుడు గోదావరిలో వదిలి ప్రజలకు ఇబ్బంది కలగకుండా మెలగాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమాల్లో నాలుగు మండలాలకు సంబంధించిన అన్ని శాఖలకు చెందిన అధికారులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ తో పాటు ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం పిఏసిఎస్ చైర్మన్లు శ్రీనివాసరెడ్డి అమంద శ్రీనివాసులుపాల్గొన్నారు

# చాణక్య హైస్కూల్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం





నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 29 ,( ప్రజాజ్యోతి ).

నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక చాణక్య హైస్కూల్లో భారత హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ చెన్నాడి వెంకట్ రెడ్డి పాల్గొన్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసూరి హరీష్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పథకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు ధ్యాన్ చంద్ అని తెలిపారు. క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు .పాఠశాల మైదానంలో పలు క్రీడలను ఆడుతున్న ఆటలను చూసి ఆయన విద్యార్థులను ప్రోత్సహిస్తు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసూరి హరీష్ మాట్లాడుతూ రోజువారి జీవితంలో ఆటలను ఒక భాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తిరుపతి ప్రమోద్ రావు ,చెన్నాడి వెంకట్ రెడ్డి ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్ ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో ఆరోగ్య సమాజం

## వినాయక పూజలో వైద్యులు దేవేందర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,ఆగస్టు 29 ,( ప్రజాజ్యోతి ).



ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఆధ్యాత్మికత ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రముఖ వైద్యులు దేవేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం వినాయక పూజలో దేవేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు .దైవచింతన మానసిక శారీరక ఆరోగ్యాన్ని కుదుటపరుస్తుందన్నారు. జీవితం సక్రమ మార్గంలో నడవడానికి ఉపకరిస్తుందని వివరించారు.యువత ,హిందూ ఐక్యతకు వినాయక ఉత్సవాలు దోహదం కావాలని అభిలాషించారు .వేద పండితులు ఆచార్య కళ్యాణ్ దంపతులకు, జర్నలిస్టులకు ఆశీస్సులందించారు. పెద్ద ఎత్తున అన్నదానానికి చేయూత నిచ్చిన దేవేందర్ రెడ్డి దంపతులకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీధర్ నేతృత్వంలో వినాయకుని శేష వస్త్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు , పాత్రికేయులు పాల్గొన్నారు.

# మస్కాపూర్ హైస్కూల్ లో తెలుగు భాష,జాతీయ క్రీడా దినోత్సవాలు

ఖానాపూర్ రూరల్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి ) విద్యార్థులకు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని ఖానాపూర్ మండల విద్యాధికారి సంధ్యారాణి అన్నారు. మస్కాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిపిన వ్యవహారిక దినోత్సవం,జాతీయ క్రీడ దినోత్సవాలను పురస్కరించుకొని పాఠశాలలో ఏర్పాటైన కార్యక్రమును ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు గ్రాంథిక భాష నుంచి వ్యవహారికంగా మార్పుచేసేందుకు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు కృషి ఎనలేనిదని,ఆయన జన్మదినం ను పురస్కరించుకొని భాషా దినోత్సవం జరుపుకోవడం మన అదృష్టం అన్నారు. భారతదేశానికి వరుసగా మూడుసార్లు హాకీలో ఒలంపిక్స్ గోల్డ్మెడల్ సాధించి పెట్టిన ధ్యాన్చంద్ జయంతి రోజున జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకోవడం సంతోషదాయకం అన్నారు. అంతకు ముందు ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు జయంతి మహనుభావుల చిత్రపటాలకు పూలమాలలు వేసి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పిడి షేక్ ఇమ్రాన్,తెలుగు బోధించే వెన్నం అంజయ్య,నామాల సురేష్,రాజేందర్ రెడ్డి,పుప్పాల స్వప్న,గంగాధర్ లకు శాలువాలు కప్పి సన్మానించారు.



## జామ మస్జిద్ కు ఇసుక కోసం ఎమ్మార్వో కార్యాలయంలో నిరసన పై నమోదైన కేసు కొట్టివేత

ఖానాపూర్ ఆగస్టు 29 (ప్రజా జ్యోతి ) జామ మజీద్ నిర్మాణ ఇసుక కోసం నిర్బంధించిన అధికారులపై నిరసన చేసిన ముస్లింసపై పెట్టిన కేసు ఖానాపూర్ జెఎఫ్ సిఎం కోర్టు శుక్రవారం కేసును కొట్టివేసింది. ఈ సందర్భంగా ముస్లిం నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం మస్జిద్ కోసం ఇసుకకు అనుమతులు ఇచ్చి కలెక్టర్ ప్రొసీడింగ్ ఉన్నప్పటికీ మండల అధికారులు రాజకీయ ప్రోద్బలంతో అడ్డుకున్నారని తెలిపారు. ఆ సమయం లో ఖానాపూర్ పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం ఆధ్వర్యంలో పాన్ కల్ మస్జిద్ అధ్యక్షులు సయ్యద్ ఆజం ముస్లిం కౌన్సిలర్లు అమనుల్లా ఖాన్ షబ్బీర్ పాష జామ మస్జిద్ ఖానాపూర్ అధ్యక్షులు జహీర్ అహ్మద్ లు అప్పటి అధికారులని శాంతియుతంగా ప్రశ్నించినందుకు వారి పై అక్రమ కేసు నమోదు చేశారన్నారు దీనిని న్యాయవాది అసిఫ్ అలీకోర్టులో వాదించగా దాన్ని శుక్రవారం కొట్టివేసిందని ప్రకటనలో ముస్లిం నాయకులు తెలిపారు ఈ సందర్భంగా ఈ కేసులో ఉన్న రాజురా సత్యం కులమతాలకు ప్రాంతాలకు అతీతంగా తమ కోసం నిలబడి సహకరించి అక్రమ కేసులో నాలుగు సంవత్సరాలుగా మైనార్టీల తరపున కోర్టు చుట్టూ తిరిగినందుకు ఆవర్గాలు ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.



## పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక



బోథ్: ఆగస్టు 29, (ప్రజా జ్యోతి)

అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ విచార్ విభాగ్ రాష్ట్ర కో ఆర్డినేటర్ తుల అరుణ్ కుమార్ నేతృత్వంలో బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. శుక్రవారం సోనాల మండలంలోని ఘన్పూర్ గ్రామంలోని బీఆర్ఎస్, బీజేపీ, కార్యకర్తలు అర్జున్, పాండురాంగ్, సదాశివ్, దత్త, గజానన్, గణేష్, విట్టల్, పురుషోత్తం, తెలంగ్ రావ్, సోమన్న, బాలాజీ, సంతోష్,, కృష్ణ, హరి సింగ్, బాల్ సింగ్, తదితరులు పెద్ద మొత్తంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ, మహిళలకు ఉచిత బస్సు అయితే నేమి, 200 యూనిట్ల ఫ్రీ కరెంటు అయితేనేమి, రెండు లక్షల లోపు రుణమాఫీ అయితే నేమి, అదేవిధంగా, ఎకరాకు 6000 రూపాయల రైతు భరోసా, మరియు, ముఖ్యంగా రేషన్ కార్డులు, ప్రతి వ్యక్తికి కూడు గూడు అవసరాన్ని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లయితేనేమి, సన్న బియ్యం అయితే నేమి ఈ పథకాలన్ని పేదలకు అంది పేదలు చాలా సంతోషంగా ఉన్నారని పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అందుకోసమే పార్టీలో చేరుతున్నామని తెలిపారు.

# హైవే 44 రహదారి దారి మళ్లింపుతో భారీ వాహనాల మోహరింపు

## తప్పని ప్రజల తిప్పలు పోలీసుల ఇబ్బందులు పల్లె వాసులు చిత్రంగా చూస్తున్న వైనం

**ఖానాపూర్ ఆగస్టు 29 (ప్రజాజ్యోతి )**

ఇటీవల గత నాలుగు రోజులు కురిసిన భారీ వర్షాలు వరదల మూలంగా నేషనల్ హైవే 44 రహదారిలో భారీ వాహనాల మళ్లింపుతో ఇటు ప్రజలకు అటు పోలీసులకు తీవ్ర



అంతరాయంతో పాటు ఇబ్బందులు కలగజేస్తున్నాయి వివరాల్లోకి వెళితే అదిలాబాద్ మీదుగా నేరుగా హైవే 44 కొండాపూర్ నిర్మల్ కడ్తాల్ గంజాల్ చెక్పోస్ట్ మీదుగా హైదరాబాద్ చేరుకోవాల్సిన వాహనాలు ఇటీవల భారీ వర్షాలకు కామరెడ్డి జిల్లాలో తెగిపోయిన ముఖ్య నేషనల్ హైవే 44 రహదారి వల్ల ఉమ్మడి ఆదిలాబాద్ నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల కలెక్టర్లు ఎస్పీల ఆదేశాలతో ఆదిలాబాద్ నేషనల్ హైవే మళ్లించి కొండాపూర్ మామడ ఖానాపూర్ మెట్పల్లి జగిత్యాల్ కరీంనగర్ సిద్దిపేట మీదుగా హైదరాబాద్ కు చేరుకోవాల్సి ఉంది దీంతో వందలాది భారీ వాహనాలు కనీ విని ఎరుగని రీతిలో మామడ గ్రామీణ ప్రాంతం తో పాటు ఖానాపూర్



మెట్పల్లి మీదుగా హైదరాబాద్ చేరుకోవడంతో ట్రాఫిక్ సమస్య అధికంగా మారి పోలీసులకు ఖానాపూర్లో తలనొప్పిగా తయారైంది దీంతో పల్లెవాసులు వాహనాల్ని విచిత్రంగా తిలకిస్తున్నారు ఈ మేరకు ఖానాపూర్ నుండి మెట్పల్లికి తెలంగాణ చౌక్ లో కుడివైపు వెళ్లాల్సిన భారీ వాహనాలు నేరుగా పోవడం వల్ల ఖానాపూర్ పట్టణంలో తిరిగి వెనక్కి రాలేక ముందుకు పోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొని నానా తండాలు పడాల్సిన అవసరం ఏర్పడింది దీంతో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ కుమార్ ప్రత్యేకంగా బ్యానర్ను ఏర్పాటు చేసి దిక్సూచి సూచించి అక్కడే సిబ్బందితో కాపు కాయించి వాహనాలను మరణించాల్సిన పరిస్థితి ఏర్పడింది మొదలే ఇరుకైన రోడ్డు దీంతో మళ్లింపు వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడి ట్రాఫిక్కు అంతరాయం కలుగుతోంది

### త్వరగా నేషనల్ హైవే 44 పునరుద్ధరించాలి

మూడు రోజులుగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్న భారీ వాహనాల రాకపోకలని పునరుద్ధరించడానికి నేషనల్ హైవే 44 రహదారిని వెంటనే మరమ్మత్తులు చేసి ట్రాఫిక్ ఇబ్బందుల్ని తొలగించాలని మామడ ఖానాపూర్ మొగిలిపేట రాఘవపేట్ వేంపేట ముత్యంపేట మెట్పల్లి ప్రాంతవాసులు కోరుతున్నారు.

# పోలింగ్ బూత్ ఏర్పాటు చేస్తేనే ఓటు వేస్తాం



**బోథ్, ఆగస్టు 29. (ప్రజా జ్యోతి)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో తమ పల్లెలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామని జీడిపల్లి గ్రామస్థులు పేర్కొన్నారు. బోథ్ మండలంలోని కరత్వాడ గ్రామ పంచాయతీ పరిధిలో కొనసాగుతున్న జీడిపల్లి గ్రామస్థులు శుక్రవారం తహశీల్దార్ సుభాష్ చంద్రకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ తమ పల్లెలో 100 శాతం ఆదివాసీలు ఉన్నారని, సుమారుగా 300 వరకు ఓటర్లు ఉన్నారని తెలిపారు. జీడిపల్లి నుండి కరత్వాడ ఆరు కిలోమీటర్ల దూరం ఉంటుందని ఇది తమకు దూరభారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో పోలింగ్ బూత్ ఏర్పాటు చేయని యెడల ఎన్నికలకు దూరంగా ఉంటామని హెచ్చరించారు. ఈ అంశపై తహశీల్దార్ సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ ద్యాగల నారాయణ, రాజ్ గొండ్ సేవ సమితి డివిజన్ అధ్యక్షుడు దుర్వ విశ్వేశర్ తదితరులు పాల్గొన్నారు.

## సోయంబాపూ రావును సన్మా నించిన ఆదివాసి గిరిజనులు



**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 29, (ప్రజా జ్యోతి)**

మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావుని ఆదివాసి గిరిజనులు సన్మానించారు. ఆ దిలాబాద్ జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సో యం బాపూరావు నివాసంలో ఇంద్రవెల్లి మండలంలోని డొంగ ర్గావు, గుడిహత్నూర్ మండ లంలోని బోరమద్ది గ్రామానికి చెందిన పలువురు ఆదివాసీలు వారి నివాసంలో మర్యాద పూ ర్వకంగా కలిసి శాలువలతో సన్మానించారు.

## ఆదిలాబాద్ లో ఎత్తైన గణప తి విగ్రహం వద్ద పూజలు చేసి న ఎస్పీ

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 29,( ప్రజా జ్యోతి)
రాష్ట్రంలోనే అతి ఎత్తైన గణప తులలో ఒకటైన ఆదిలాబాద్ పట్టణంలోని రాణి సతీష్ కాల నీ లో గల బావి మీద గణపతి, కుమార్ జనతా మండలి ఆధ్వ ర్యంలో ప్రతిష్టించిన 54 అడు గుల ఎత్తైన గణపతి విగ్రహం వద్ద ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ ఐపిఎస్ పూజ లు నిర్వహించారు. మొదట గా సాంప్రదాయ వాయిద్యాల నడుమ జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికిన కమిటీ స భ్యులు గణపతి విగ్రహ ప్రతిష్ట చరిత్రపై వివరణ అందించారు. తదుపరి మహాగణపతికి వేద పండితుల వేద మంత్రోచ్ఛరణ ల నడుమ పూజ కార్యక్రమాల ను నిర్వహించారు. పూజ అ నంతరం కమిటీ సభ్యులు జి ల్లా ఎస్పీకి శాలువాతో సత్క రించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్, గణపతి చిత్రకారుడు రమేష్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆదివాసీ గిరిజనుల మళ్ళీ లొల్లి

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి

## సుప్రీంకోర్టులో విచారణకు వ చ్చిన కేసు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీ సులు

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 29, (ప్రజా జ్యోతి)**

ఆదివాసి గిరిజనులు మళ్లీ లొ ల్లి ప్రారంభించారు. లంబాడీ లను ఎస్టీ జాబితా నుంచి తొ లగించాలని గంత కొంతకాలం నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టిన విషయం విధితమే. ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు కొందరు సుప్రీంకోర్టులో పిటిషన్ సైతం దాఖలు చేశారు. లంబాడీలను ఎట్టి పరిస్థితుల్లో ఎస్టీ జాబితా నుంచి తొలగించాల్సిందేనని ప ట్టుబడుతూ సుప్రీంకోర్టులో పి టిషన్ దాఖలు చేశారు. గతం లో లంబాడీలు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో బీసీ లుగా కొన సా గారని, 1976 తర్వాత అనేక మంది మహారాష్ట్ర ఇతర ప్రాం తాల నుంచి ఉమ్మడి ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రంలో తిష్ట వేసి ఎస్టీ ధ్రువపత్రాలను పొంది అసలైన గిరిజనులకు అన్యాయం చేస్తు న్నారని, వారిని వెంటనే ఆ జా బితా నుంచి తొలగించాలని డి మాండ్ చేస్తూ ఆందోళనలు చేపట్టిన ఆదివాసి గిరిజనులు చివరికి సుప్రీంకోర్టులో సైతం పి టిషన్ దాఖలు చేశారు. సుప్రీం కోర్టులో ఈ కేసు కొనసాగుతోం ది. ఇందులో భాగంగా తాజాగా శుక్రవారం సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ పై విచారణ చేపట్టిం ది. సుప్రీంకోర్టు చేపట్టిన విచార ణ అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాలకు నోటీసులు జారీ చేసింది. లంబాడీలను, బంజా రాలను ఎస్టీ జాబితాలో నుండి తొల గించాలని సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంక ట్రావు, కాంగ్రెస్ నాయకుడు సో యంబాపురావు లు గతంలో పిటీషన్ దాఖలు చేశారు. 197 6కు ముందు లంబాడీలు, బం జారాలు, సుగాళీలు బీసీల జా బితాలో ఉన్నారని పిటిషన్ లో పేర్కొన్నారు.లంబాడీలు, బం జారాలు, సుగాళీలు వేరే రా ష్ట్రాల నుండి వచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ హక్కులను దోచుకుంటున్నార ని తెల్లం వెంకట్రావు, సోయం బాపురావు లు పేర్కొన్నారు. 1976కు ముందు ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌లోని తెలంగాణ జిల్లా లలో వీరిని ఎస్టీలుగా పరిగణిం చలేదని, వేరే రాష్ట్రల నుండి వచ్చి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ నాయకుడు సోయం బాపురావు, మరికొందరు ఆది వాసి గిరిజన నాయకులు పిటీ షన్ లో పేర్కొన్నారు. దీనిపై పూర్తి వివరాలతో రిజైండర్ దా ఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు ఇ చ్చి, సుప్రీంకోర్టు ఆదేశాలు జా రీ చేసింది. లంబాడీలను గిరిజ న ల జాబితా నుంచి తొలగిం చే అంశం మళ్లీ జిల్లాలో కలవ రం రేపుతుంది.





# ఝరి పునాగూడ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జాతీయక్రీడాదినోత్సవం



ఆదిలాబాద్ టౌన్ ,ఆగస్టు 29 ,( ప్రజాజ్యోతి ).

ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం ఝరి పూనాగూడ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల లో భారత హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాథోడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడల్లో మన దేశానికి మూడు బంగారు పథకాలు అందించిన గొప్ప క్రీడాకారుడు ధ్యాన్ చంద్ అని తెలిపారు. క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఆయన అన్నారు. క్రీడల్లో రాణించి దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు .పాఠశాల మైదానంలో పలు క్రీడలను ఆడుతున్న ఆటలను చూసి ఆయన విద్యార్థులను ప్రోత్సహిస్తు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు.అలాగే పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు సరస్వతి మాట్లాడుతూ రోజువారి జీవితంలో ఆటలను ఒక బాగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో అతితులు ఝరి పూనాగూడ గ్రామ పటేల్ కృష్ణ ప్రసాద్, మండల ఆదివాసీ నాయకులు జ్ఞానేశ్వర్, గ్రామ యూత్ సభ్యులు ,ఉపాధ్యాయులు సాంబన్న , రాథోడ్ కిషన్, పోతన్న బోజారెడ్డి, రాములు, ఆడే ధర్మ సింగ్, గంగయ్య, కమలాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ ఎస్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యా ధి పై అవగాహన

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 29, (ప్రజా జ్యోతి)

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కామర్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారంకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అతికా బేగం అధ్యక్షతన. ఎన్ ఎస్ ఎస్ఏ ఆ ధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి ని పుణులు డాక్టర్ జక్కుల శ్రీకాం త్ విద్యార్థినీలకు క్యాన్సర్ వ్యాధి పై అవగాహన కల్పించా రు. సందర్భంగా డాక్టర్ జక్కుల శ్రీకాంత్ మాట్లాడుతూ క్యాన్స ర్ వ్యాధి సోకడానికి వేడి వేడి పదార్థాలు తినడం, మత్తు పా నీయాలు అతిగా ప్లాస్టిక్ లో తి నే పదార్థాలు వాడడం, ప్లాస్టిక్ ప్లేట్లలో అన్నం తినడం, మద్య పానం, ధూమపానం, ఫ్రిజ్ లో నిలువ ఉంచిన పదార్థాలు, అ ధిక రసాయన పురుగు మం దులు వాడిన కూరగాయలు వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని, విపరీతంగా రోజు, రో జు కి విషవలయంగా మారు తుందని, దేశంలో అధిక శాతం మంది క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతున్నారని అన్నారు. క్యా న్సర్ లో చాలా రకాల క్యాన్సర్ వ్యాధులు ఉంటాయని, ముం దు జాగ్రత్తలు పాటించాలని కో రారు. తీసుకోవలసిన జాగ్రత్త లు వివరించారు. క్యాన్సర్ వ్యా ధి లక్షణాలు గుర్తించి మొదట్లో నే డాక్టర్లను సంప్రదిస్తే వ్యాధి ఎ క్కువ కాకుండా నివారించ వ చ్చని అన్నారు. ముందు జాగ్ర త్తగా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పి ఓ యాకూబ్ అలీ, పృథ్వీరాజ్, వైస్ ప్రిన్సిపాల్ రఘు, గణపతి,చంద్రకాంత్, రేఖా, స్వప్న, సోని, పూనమ్, కూనల్, నరేష్, శ్రీనివాస్, స్వా మి, బోధన బోధనేతర సిబ్బం ది, విద్యార్థినీ విద్యార్థులు పా ల్గొన్నారు.




# శాంతియుత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి

## ఆదిలాబాద్ ఒకటో పట్టణ సిఐ సునీల్ కుమార్

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 29,( ప్రజా జ్యోతి)



గణేష్ ఉత్సవాలు శాంతియు త వాతావరణంలో జరుపుకో వాలని ఆదిలాబాద్ ఒకటో ప ట్టణ సీఐ బి. సునీల్ కుమార్ తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు శు క్రవారం ఆదిలాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ని చిం చేరి వాడ లో 9 వ గణపతి మండల కమిటీ సభ్యులచే ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ బి సునీల్ కుమార్ సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. గణపతి నవరాత్రి ఉ త్సవాలలో డీజేలు, లేజర్ లై ట్లు, పేపర్ యంత్రాలకు అను మతులు లేవని, గణపతి మం డపాల వద్ద కమిటీ సభ్య లు రాత్రి సమయంలో ఖచ్చితంగా ఉండాలని సూచించారు. నిమ జ్జనం రోజు రాత్రి రెండు గంటల లోపు నిమర్జనాన్ని పూర్తి చే యాలని, సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే వదంతులను న మ్మవద్దని, మండపాల వద్ద రా జకీయ పాటలు, ఇతర మతా లను కించపరిచే పాటలను పె ట్టరాదని, అర్ధరాత్రి దాటేవరకు సౌండ్ సిస్టంలను ఉపయోగిం చరాదని అన్నారు. ఇతర ప్రజ లకు ఇబ్బంది కలగకుండా గణ పతి ఉత్సవాల నిర్వహించు కోవాలని సూచించారు.వర్షాల దృష్ట్యా కరెంటుతో జాగ్రత్తలు వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ ఇన్చార్జ్ ఎస్సై రమ్య, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పై నేటిసాయం త్రంలోగా అభ్యంతరాలు

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 29, (ప్రజా జ్యోతి)




నేడు (30వ తేదీ) సాయంత్రం లోగా ఓటరు జాబితా పై అ భ్యంతరాలు తెలియజేయాల ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా రాజ కీయ నాయకులను కోరారు.గ్రామ పంచాయతీ ఎన్నికల 2025 నిర్వహణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల తో జిల్లా కలెక్టర్ రాజర్షి షా కలె క్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రా ష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పా టు చేయనైనదని, వార్డుల వా రీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు ప్ర చురణ పై అవగాహన కల్పిం చారు.ఈ సందర్భంగా గత 28 న (గురువారం )ఓటర్లు జాబి తా, పోలింగ్ కేంద్రాల ముసా యిదా జాబితా ప్రచురించడం జరిగినదని, అట్టి జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉన్నచో ఈ నెల 28 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ఎంపీడీవో కా ర్యాలయం లో అభ్యంతరాల ను తెలపాలని, అభ్యంతరాల ను స్వీకరించిన ఎంపీడీవో లు పరిశీలించి తగు సవరణలు చే సి తుది జాబితా ప్రచురణ జై జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలని, అలాగే పో లింగ్ స్టేషన్ల జాబితా జిల్లా కలె క్టర్ కు ఆమోదం కొరకు సమ ర్పించాలని అన్నారు. వచ్చే 2 న ఓటర్లు, పోలింగ్ తుది ము సాయిదా జాబితాను ఎంపీడీ వో కార్యాలయం లో ప్రచురించ బడుతుందని తెలిపారు. మం డల స్థాయి లో నేడు 30 న వి విధ రాజకీయ పార్టీల ప్రతి ని ధులతో సమావేశాలు నిర్వ హించడం జరుగుతుందన్నా రు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ క లెక్టర్ యువరాజ్, ఆర్డీఓ స్రవం తి, డిపివో రమేష్, డిఎల్ పివొ ఫణీంద్ర, వివిధ రాజకీయ పార్టీ ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలు పూర్తిగా తగ్గించాలి

## ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 29, (ప్రజా జ్యోతి)

ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో శిశు మరణాలను పూర్తిగా త గ్గించేందుకు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి రామకృష్ణా రా వు ఆదేశించారు.ప్రభుత్వ ప్ర ధాన కార్యదర్శి, రామకృష్ణ రా వు , కార్యదర్శి, డిఎచ్ ఆర్ %ఌ% డిజి, ఐసిఎంఆర్ , ఆరోగ్య ఉ న్నతాధికారులతో కలసి జెడి ఎన్ఎచ్ఎం చైల్డ్, జెడి ఎన్ ఎ చ్ ఎం మెటర్నల్ పై ఆన్లైన్ మోడ్ ద్వారా జిల్లా కలెక్టర్ రా జర్షి షా,ఐటీడీఏ ప్రోగ్రామ్ ఐ ఏ ఎస్ అధికారి, డిఎంఎచ్ఓ, రి మ్స్ డైరెక్టర్, రిమ్స్ ప్రసూతి గైనకాలజీ విభాగం హెచ్ఓడిరిమ్స్ ఎస్ ఎన్ సి యు ఇన్ ఛార్జ్, ఉట్నూర్ ఎస్ ఎన్ సి యు ఇన్ఛార్జ్ లతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో ఒక అంకెల శిశు మరణాలను సాధించేందుకు కార్యక్రమ అ మలు , పర్యవేక్షణ ను బలోపే తం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ , ఐసిఎంఆర్ డైరెక్టర్ జనరల్ రా జీవ్ భల్ సూచించారు. ఈ సందర్భంగా వారు జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు.ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ"15 నుండి 10 కన్నా తక్కువకు శిశు మరణా లను తగ్గించడం ఒక పెద్ద సవా లు అని, దీని కోసం మరింత స మర్థవంతమైన వ్యూహాలు అ వసరం" అని పేర్కొన్నారు. జి ల్లాలో పిఎం జన్మాన్ మొబైల్ యూనిట్లు, జనని వేటింగ్ రూ మ్స్, నర్సులు%-%మిడ్ వైఫ్స్కి ప్రత్యేక శిక్షణ, నిలోఫర్ ఆసుప త్రి ఆధ్వర్యంలో మెంటరింగ్ ప్రో గ్రాం వంటి చర్యలు కొనసాగు తున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్ట ర్ సలోని చాబ్రా, జిల్లా వైద్యాధి కారి డాక్టర్ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జయ సిం గ్, ఎస్ఎన్సియు నోడల్ అధి కారి డాక్టర్ ఆనంద్, డాక్టర్ అంజుమ పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి కొట్నాక భీంరావు 23వ వర్ధంతి



**వాంకిడి,ఆగస్టు 29 (ప్రజాజ్యోతి,)**

వాంకిడి మండలంలోని మాజీ మంత్రి , ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవా లక్ష్మీ తండ్రి కొట్నాక భీమ్రావు 23వ వర్ధంతిని వాంకిడి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం వాంకిడి మాజీ జడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అజయ్ కుమార్ మాట్లాడుతూ కోట్నాక్ భీమ్రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర గిరిజనుల ప్రతినిధిగా రెండుసార్లు గిరిజన సంక్షేమ శాఖ మాత్యులుగా పనిచేసిన జీవితాంతం నిడంబర జీవితాన్ని గడపారని, నిస్వార్థ సేవ తో ఆయన నేటితరం నాయకులకు ఆదర్శమని అన్నారు.రెండు సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన మారుమూల ప్రాంతానికి చెందిన మొదటి గిరిజనుడతను, మాజీ మంత్రి కోట్నాక భీమ్రావుని ఆదర్శంగా తీసుకొని చాలామంది గిరిజనులు నాయకులుగా ఎదిగారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ జాబ్రె పెంటు, డి వి ఎం సి సభ్యులు,భారతీయ బౌద్ధమహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సీనియర్ నాయకులు వనపర్తి సదాశివ్, బంబారా గ్రామానికి చెందిన కుర్ర బ్రహ్మయ్య కోమటిగూడ, గ్రామానికి చెందిన మారుతి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెబ్బెన గురుకుల బాలికల పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలి

**ాజిల్లా కి వచ్చాన సాంఘిక సంక్షేమ గురువుల పాఠశాల జోనల్ అధికారి అరుణ గారికి డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో సమస్యలను దృష్టి**

**వాంకిడి,ఆగస్టు 29(ప్రజాజ్యోతి )**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రెబ్బెన మండలం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని ఈ రోజు జిల్లాకు వచ్చిన సాంఘిక సంక్షేమ జోనల్ అధికారి అరుణ కుమారి గారికి డివైఎఫ్ఐ కెవిపిఎస్ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు రెబ్బల గురుకుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల.కార్తీక్ కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ మాట్లాడుతూ రెబ్బెన మండల కేంద్రంలో బాలిక గురుకుల పాఠశాల బీసీ హాస్టల్లో కొనసాగుతుంది,ఆ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు, విద్యార్థులకు సరిపడా తరగతి గదులు లేకపోవడం వలన విద్యార్థులు ఇరుకు గదులలో విద్యను అభ్యసిస్తున్నారు, అంతే కాకుండా వారికి వారికి ఆటలు ఆడుదాం అంటే క్రీడమైందనం లేక విద్యార్థులు క్రీడలకు దూరం అవుతున్నారు,నూతన గురుకులనికి కేటాయించిన స్థలమును కబ్జా కాకుండా పెన్సింగ్ వేయాలని కోరారు. ఈ పై విషయాలపై జోనల్ అధికారి సానుకూలంగా స్పందిస్తూ అతి త్వరలో నూతన భవనం మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు,



# టిఎన్జీఓస్ హౌజింగ్ సొసైటీ బోర్డు శ్రీ సిద్ధి వినాయక గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఘనంగా పర్యావరణహితంగా నవరాత్రి ఉత్సవాలు





**మంచిర్యాల, 29, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

టిఎన్జీఓస్ హౌజింగ్ సొసైటీ బోర్డు శ్రీ సిద్ధి వినాయక గణేశ్ మండలి ఆధ్వర్యంలో పర్యావరణహితంగా నవరా ఉత్సవాలుత్రి ఘనంగా నిర్వహిస్తున్నారు. సొసైటీ సొంత స్థలంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి పర్యవేక్షణలో తయారు చేసిన ప్రత్యేక బంక మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పర్యావరణ హితంగా నవరాత్రి ఉత్సవాలు జరుపుతున్నారు. సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి. శుక్రవారం మహిళలు అధిక సంఖ్యలో కుంకుమ పూజలను నిర్వహించారు. టిఎన్జీఓస్ అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నామని, త్వరలోనే ఇదే స్థలంలో అందరి సలహాల మేరకు ఆలయాన్ని నిర్మిస్తామని, ప్రభుత్వం కూడా ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రత్యేక చొరవ చూపి పరిష్కరించాలని కోరారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహక అధ్యక్షుడు,పర్యావరణ వేత్త ,మట్టి విగ్రహ దాత గుండేటి యోగేశ్వర్ మాట్లాడుతూ, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిర్వహణకు అన్ని చర్యలు తీసుకుంటూ అన దానం , ప్రసాద వితరణ, పూజలు స్టీలు పళ్ళాలు,గ్లాసులు,ఆకు దొప్పల్లో ద్వారా నిర్వహిస్తున్నామని, పచ్చని మొక్కలు ఏర్పాటు చేసామని, సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో నాయకులు, హబీబ్ ,రామ్మోహన్ ,పొన్న మల్లయ్య,మొండయ్య, నాగేశ్వర్,శ్రీపతి బాపురావు, సలహాదారులు, కమిటీ సభ్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలో పర్యావరణ సేవ

### పాఠశాలలో పండ్ల పంపిణీ, మొక్కల నాటకం.

**కాగజ్నగర్ రూరల్ - ఆగష్టు29 (ప్రజాజ్యోతి)**

కాగజ్ నగర్ మండలం భట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సి.బాబు బస్తీ ప్రాథమిక పాఠశాలలో మాజీ వార్డు సభ్యులు అయిల్ల.శంకర్ మంచితనానికి పేదరికం అడ్డు కాదని ప్రజలకు తన వంతు ఏదైనా సేవ చేయాలన్న దృఢ సంకల్పంతో ఎల్లప్పుడూ ప్రజలల్లో ఉంటూ పలు సేవా కార్యక్రమలు చేపడుతూ నేడు తన కుమారుడు ఆయుల్ల.పవన్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు



పండ్లు పంపిణీ చేయడంతో పాటు, పాఠశాల ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని పవన్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్థులు మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.



## గ్రామ ఆరోగ్యంపై దృష్టి

**కోసిని పల్లె దవాఖనను పరిశీలించిన ఎంపీడీవో కోట ప్రసాద్**



**కాగజ్ నగర్ రూరల్: ఆగష్టు29 (ప్రజాజ్యోతి)**

కాగజ్ నగర్ మండలంలోని కోసిని పల్లె దవాఖనను ఈరోజు ఎంపీడీవో కోట ప్రసాద్ గారు సందర్శించారు. ప్రజలకు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా మందుల స్టాక్ ఉన్నదా లేదా అని డాక్టర్ గారిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు సమయానుసారంగా చికిత్సలు అందించాలని సూచించారు. తరువాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పౌష్టికాహార సామాగ్రిని పరిశీలించారు. గ్రామంలో తిరిగి డ్రై డే కార్యక్రమాలు నిర్వహించగా, గ్రామ ప్రజలు ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజేశ్వర్, అంగన్వాడీ కార్యకర్త గంగాభవాని, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలకు ఆరోగ్య సదుపాయాలు, పౌష్టికాహార కార్యక్రమాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమని ఎంపీడీవో స్పష్టం చేశారు

## గణనాథుడి వద్ద మహిళల కుంకుమ పూజలు..

**తాండూర్ ఆగస్టు 29( ప్రజా జ్యోతి)**

గణేష్ నవరాత్రులను పురస్కరించుకొని మండపాల వద్ద ప్రతిరోజు పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం రోజున అశోక్ నగర్ గణేశుడు వద్ద మహిళలకు కుంకుమ పూజలు నిర్వహించగా అశేష సంఖ్యలో. మహిళలు పాల్గొన్నారు. ఐబీ కేంద్రంలోని శ్రీ గణేష్ మండపం వద్ద ఏర్పాటుచేసిన భారీ గణనాథుని తిలకించడానికి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటున్నారు. అదేవిధంగా మండపాల వద్ద దాతల సహాయంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. అదేవిధంగా సాయంత్రం వేళలో గణేశుడికి సంబంధించిన భక్తి పాటలతో భజన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. .

# భూతులతో అంతర్జాలం మాయ!యువత పక్కదారి!

**మంచిర్యాలరూరల్ ఆగష్టు 29(ప్రజాజ్యోతి )**

నేటి బాలలే రేపటి పౌరులు అనే పదానికి కొంతవరకు యువత మచ్చగా నిలుస్తుంది.ఉన్నత విద్యాభ్యాసాన్ని అభ్యసించి పేరు ప్రతిష్టలు సంపాదించుకునే విధంగా ప్రవర్తించవలసిన యువత అంతర్జాలం మాయలో చెడు వ్యసనాలకు బానిసలుగా మారి వారి బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారు. పసిపిల్లలను మొదలుకొని మధ్య వయసు వరకు మొబైల్ ఫోన్లను విచ్చలవిడిగా వినియోగిస్తూ వారి సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. కొంతమంది తల్లిదండ్రులు చిన్నపిల్లలకు సైతం సర్ది చెప్పాల్సింది పోయి మొబైల్ ఫోన్లో కు పిల్లలను బానిసలుగా మారుస్తున్నారు.కొంతమేరకు తల్లిదండ్రులు వారి రక్తాన్ని చెమటగా మార్చి నిత్యం కష్టపడుతూ పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అహర్నిశలు కష్టపడుతుంటారు.ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లతో ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్,వాట్సాప్,వీడియో షార్ట్స్ ని అవసరానికి మించి వినియోగించుకుంటూ ఉదయం నుండి సాయంత్రం వరకు మొబైల్ ఫోన్లో మునిగితేలుతున్నారు.పుస్తకాలను చదవడం మరచిన యువత ఫోన్లో మాయలో పిచ్చివారవుతున్నారు.రోజువారి సమయంలో పిల్లలు వారి చదువుని విస్మరించడం వలన పరీక్షల సమయంలో తీవ్ర మనోక్షోభకు గురవుతున్నారు.పరీక్ష సమయంలో విద్యార్థులు ఫెయిల్ అయ్యి వారి తల్లిదండ్రుల ముందు దోషులుగా నిలబడుస్తున్న పరిస్థితి,వారి కష్టాన్ని పిల్లలకు తెలియకుండా పెంచుతూ ఉండడంవల్ల, పిల్లలు తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించలేకపోవడం వలన మొబైల్ ఫోన్లకు, సినిమా



షికార్లకు,ఇతర చెడు వ్యసనాలకు యువత గులాములవుతున్నారు. చదువుకున్న యువత సైతం ఉపాధి అవకాశాలు లభించక కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుకోవడానికి చెడు దారులను అన్వేషిస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టి వేసుకుంటున్నారు. ప్రభుత్వాలు యువకు ఉపాధి శిక్షణ అవకాశాలు కల్పించడంలో విఫలమవడంతో వారి జీవితాలు సఫలీకృతం అవ్వడం లేదు.సైకాలజిస్ట్ నిపుణులు పిల్లలను పెంచడంలో తల్లిదండ్రులు ప్రతిక్షణం పిల్లల కార్యకలాపాలు గమనిస్తూ వారితో సమయం కేటాయిస్తూ వారిని ముందుకు తీసుకెళ్లాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ప్రత్యామ్నాయం చూపించండి

.. కార్మిక సంఘాల ఐక్య వేదిక




**బెల్లంపల్లి ఆగష్టు 29 ప్రజాజ్యోతి**

బెల్లంపల్లిలో ప్రధాన రోడ్డు విస్తరణలో ఉపాధి కోల్పోకుండా ప్రత్యామ్నాయం చూపించిన తర్వాతే రోడ్డు వెడల్పు కార్యక్రమాలను చేపట్టాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. గతంలో రోడ్డు వెడల్పులో భాగంగా ఉపాధి కోల్పోయిన వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శించారు.

## పలు వీధులల్లో నూతన విద్యుత్ మోటార్లు ఏర్పాటు

**జైపూర్: ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)**

త్రాగునీటి సమస్య ప్రజలకు ఉండకూడదని పలు వీధులల్లో నూతన విద్యుత్ మోటార్లను మాజీ ఉపసర్పంచ్ ఏర్పాటు చేశారు,జైపూర్ మండలానికి చెందిన అంబల్ల సంపత్ రెడ్డి అనే వ్యక్తి తన సొంత ఖర్చులతో విద్యుత్ మోటార్లను కొనుగోలు చేసి శుక్రవారం ఇందిరమ్మ కాలని,ఎస్టీ కాలని,అంబేద్కర్ కాలని లో విద్యుత్ మోటర్లను బిగించి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మంతెన లక్ష్మణ్ మాట్లాడుతు కాలనీ నివాసులకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడటం తో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియజేయడంతో స్థానిక నాయకులు ఈ విషయాన్ని రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకువెళ్లారు, ప్రజలకు నీటి సమస్య ఉండకూడదని కాంగ్రెస్ నాయకులకు చెప్పడంతో మాజీ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి సొంత ఖర్చులతో 11 విద్యుత్ మోటార్లను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు,సొంత ఖర్చులతో విద్యుత్ మోటర్లను ఏర్పాటు చేసిన ఉప సర్పంచ్ ని గ్రామ ప్రజలతో పాటు వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబల్ల రవి,మాజీ వార్డు సభ్యులు అరిగేల శ్రీనివాస్, ఇరిగిరాల శ్రావణ్ కుమార్ లు పాల్గొన్నారు.



## కుంకుమ పూజలో పాల్గొన్న మహిళమణులు

మంచిర్యాలరూరల్ ఆగష్టు 29(ప్రజాజ్యోతి)

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహించేందుకు భక్తులు,మహిళలు తరలి వచ్చారు.వంద ఫీట్ల రోడ్డు వద్ద అంజనీ పుత్ర సంస్థ కార్యాలయ ఆవరణ లో కొలువైన లంబోదరుని వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించి, ఒకరికొకరు వాయనాలు ఇచ్చి పుచ్చుకున్నారు. గణనాథుని వద్ద మహిళలు కోలాటాల విన్యాసాలతో భక్తులను అలరించారు.ఈ సందర్భంగా అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు వినాయక చవితి పండుగ అద్దం పడుతుందని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు ప్రేమను రాగాలతో కలిసి జరుపుకునే పండుగ వినాయక చవితి అన్నారు. అనంతరం మహిళా మణులతో 3000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, సంస్థ పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థల్లో ఎన్నడు లేనివిధంగా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయింది

## టిబిజికేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్

## సింగరేణి కార్మిక సమస్యల మీద దశల వారి పోరాటంలో

## రెండవ రోజు

## శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ ముందు భారీ ఎత్తున ధర్నా

**మంచిర్యాల, 29, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర నాయకత్వం సింగరేణి కార్మిక సమస్యల మీద ఇచ్చిన పిలుపుమేరకు దశల వారి పోరాటంలో భాగంగా శుక్రవారం శ్రీరాంపూర్ జిఎం ఆఫీస్ ముందు భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు . జిఎం ఎం శ్రీనివాస్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం అసాధారణ జాప్యం చేస్తున్నదని సింగరేణి సంస్థల్లో లేనివిధంగా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని, సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి కార్మికుల రక్షణ సంస్థ ఆస్తులను కాపాడుతూ కొత్త బొగ్గు గనులను తీసుకురావడానికి కృషి చేయాల్సిన బాధ్యతలను విస్మరించిందని, అందుకు విరుద్ధంగా అధికార పార్టీ ఎమ్మెల్యేల కార్యాలయాల వద్ద సింగరేణి అధికారులు



పడిగాపులు కాస్తున్నారని, ఇది అత్యంత గర్హనీయమైన చర్య అని అన్నారు ఇప్పటికైనా సంస్థ భవిష్యత్తును కార్మికుల మనోభావాలను గమనించి నడుచుకోవాలని కోరారు. కార్మికుల హక్కులను కాపాడడం సాధించడంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి, ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీయూసీ లు ఘోరంగా విఫలమయ్యాయని, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యానికి వంత పాడుతూ కాలక్షేమం చేస్తున్నాయన్నారు. సింగరేణి వాస్తవ లాభాలపై 30 శాతం వాటాను ప్రకటించాలని, కార్మికుల ఆదాయము పన్ను రద్దు చేయాలని, వేలంపాటతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గు గనులను కేటాయించాలని, మెడికల్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపార్ట్మెంట్లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, మరు పేర్లతో పని చేస్తూ అన్ఫిట్ అయిన కార్మికుల పిల్లలకు వన్ టైం షెడ్యూల్ ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని, కొత్త ట్రాన్స్ఫర్ పాలసీను రద్దు చేయాలని తదితర డిమాండ్లతో సింగరేణి యాజమాన్యానికి వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నాలో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్, సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, మాజి ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్ , కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి,వెంకట్ రెడ్డి, ఏరియా సెక్రటరీలు సాదుల భాస్కర్, వెంగళ కుమార్ స్వామి, బుశ్శ రమేష్, తొంగల రమేష్, ఫిట్ సెక్రటరీలు గడ్డం సుధాకర్, వెంకటరెడ్డి, దుర్గం రవికుమార్, గడ్డం మల్లయ్య, ఉప్పల సంపత్, కురుమ వికాస్, అందే రాజ్ కుమార్, పాదం శ్రీనివాస్, గోవిందరాల రమేష్, శ్రీనివాస్ చారి, లక్ష్మణ్, తిరుపతి రెడ్డి, పానుగంటి వినయ్, పాపిరెడ్డి, జంగా రమేష్, తౌటం నరేష్, బుర్ర శ్రీనివాస్, లక్ష్మణ్, జాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..



# నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన ఎంపీ

జైపూర్: ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)



భారీ వరదలతో నీట మునిగిన ప్రాంతాలను శుక్రవారం ఎంపీ గడ్డం వంశీకృష్ణ, కలెక్టర్ దీపక్ కుమార్ కలిసి సందర్శించారు,నిర్మల్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కడెం ప్రాజెక్టు, ఎల్లంపల్లి ప్రాజెక్టు, సుందిళ్ల ప్రాజెక్టు ల నుండి భారీగా వస్తున్న వరదలకు జైపూరు మండలంలోని గోదావరి నది పరవాహక ప్రాంతమైన కుందారం, కిష్టాపూర్, వేలాల, గోపాల్పూర్, పౌనూర్, శివరాం గ్రామాలలోని సుమారు 500 ఎకరాలు నీటిలో మునిగాయి. పైన ఉన్న ప్రాజెక్టులు అన్నీ నిండిపోవడం వలన వరదలు అధికంగా రావడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలడం జరుగుతుందని, లోతట్టు ప్రాంతాల ప్రజలకై ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ఏమైనా ఇబ్బంది తలెత్తితే మండలాధికారులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. సహాయం కోసం రిస్కు టీం బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పరిసరాల ప్రాంతాలలో వరద నీటిలో మునిగిన పత్తి పంటను పరిస్థితులను గమనించారు. స్థానికులతో కలెక్టర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ.. వరదా నీటి ప్రమాదం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరిస్థితిని పరిశీలించారు. పంట నష్టాన్ని సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జైపూర్ మండలానికి తాసిల్దార్ వనజ రెడ్డి, ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్, ఎంపీఓ శ్రీపతి బాబురావు, వ్యవసాయ అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఎండి ఫయాజ్, రిక్కుల శ్రీనివాస్ రెడ్డి, చల్లా సత్యనారాయణరెడ్డి, విశ్వంభ రెడ్డి, ఉష్క మల్ల రవి, పాపిరెడ్డి, ప్యాగ లక్ష్మణ్, గోదారి సారయ్య, ఆవిడపు గణేష్, మండల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మంచిర్యాల మహిళా ఏజెంట్ కు దక్కిన అరుదైన గౌరవం

### వారణాసి ఎల్ఐసి ఏజంట్ల సదస్సులో పాల్గొన్న నార్ల మమత ఘన సత్కారం



మంచిర్యాల, 29, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

మంచిర్యాల బ్రాంచ్ ఎల్ఐసి ఏజెంట్ నార్ల మమతకు అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 23న ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసి పట్టణంలో జరిగిన జాతీయస్థాయి బీమా సఖి ఏజెంట్ల సదస్సులో మమతకు ఎల్ఐసి ఉన్నతాధికారులు ఘన సత్కారం చేశారు. దేశవ్యాప్తంగా కేవలం 40 మంది మహిళా ఏజెంట్లు ఈ సదస్సుకు అర్హత సాధించగా కరీంనగర్ డివిజన్ నుంచి ఏకైక ప్రతినిధిగా నార్ల మమత ఒక్కరే అర్హత సాధించారు. ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్ రత్నాకర పట్నాయక్, సత్పాల్ భాను, నార్త్ సెంట్రల్ జోన్ జోనల్ మేనేజర్ పిఎస్ నెగి చేతుల మీదుగా నార్ల మమతకు ఎల్ఐసి కేంద్ర కార్యాలయ ఉన్నతాధికారులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమం లో ఆమె భర్త నార్ల సంతోష్ కూడా పాల్గొన్నారు. మంచిర్యాల బ్రాంచ్ పేరును జాతీయస్థాయిలో నిలబెట్టిన శ్రీమతి నార్ల మమతను ఈ సందర్భంగా మంచిర్యాల శాఖ చీఫ్ మేనేజర్ వి. విశ్వేశ్వర్, వికాసాధికారి క్యాతం ప్రభాకర్ లు అభినందించారు.

## పలువురు బీఆర్ఎస్ పార్టీ లో చేరిక



జైపూర్: ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)

జైపూర్ మండల పరిధిలో ఉన్న కొందరు యువకులు ఇటీవల బీఆర్ఎస్ లో చేరగా మరికొందరు శుక్రవారం పార్టీ కండువా కప్పుకొని తీర్థం పుచ్చుకున్నారు.తెలంగాణ భవన్ లో శాసనమండలి సభ్యులు దాశోజు శ్రవణ్,మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్, కర్నె ప్రభాకర్, సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో యువ నాయకులు దుస్స భాస్కర్, రఘుపతి,యశ్వంత్ లు చేరినట్టు వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు సాగర్ రెడ్డి,రాజేష్, పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన సింగరేణి ఈడి కోల్ మూవ్మెంట్ అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బీ వెంకన్న,ఐఆర్టిఎస్

మంచిర్యాల, 29, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావుకు పదవీకాలం పొడిగించిన సందర్భంగా ఆయనను సింగరేణి ఈడి కోల్ మూవ్మెంట్ అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బీ వెంకన్న,ఐఆర్టిఎస్ శుక్రవారం కలిశారు .బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు .

## దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో తరాజు గుర్తు ఘనవిజయం పట్ల బి. జనక్ ప్రసాద్ హర్షం

మంచిర్యాల, 29, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):



దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో అభ్యర్థిగా కొక్కిరాల సత్యపాల్ రావు ను బలపరిచి, ప్రచార సరలీకృత కార్యాచరణ చేపట్టిన ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్, , శాశ్వత వేజ్ బోర్డ్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ స్వీయ పర్యవేక్షణలో శుక్రవారం విజయం సాధించారు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి నాయకులు సంబరాలు చేసుకున్నారు .జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కృషి ఫలితంగా, ఐఎన్టియుసి తరపున గుర్తింపు సంఘం అభ్యర్థి కొక్కిరాల సత్యపాల్ రావు ప్రత్యర్థి అభ్యర్థిపై 33 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారని ఈ సందర్భంగా సింగరేణి ఐఎన్టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు సంతోషాన్ని వ్యక్తం చేశారు . ఈ విజయానికి అహర్నిశలు కృషి చేసిన దేవపూర్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ఐఎన్టియుసి శ్రేణులకు, అలాగే సింగరేణి ఐఎన్టియూసీ యూనియన్ ప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

నస్పూర్, ఆగస్టు 29, ప్రజా జ్యోతి

జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు శ్రీ చైతన్య స్కూల్లలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మంచిర్యాల 01 ప్రిన్సిపాల్ సంజీవ్, 02 ప్రిన్సిపాల్ ఆయుబ్, లక్షట్ పేట స్కూల్ ప్రిన్సిపాల్ అశ్వినిలు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న రోజులలో శారీరక శ్రమ లేదని, ఆటల ద్వారా దృడంగా ఉంటారని తెలిపారు. శుక్రవారం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి భహుమతులు అందించారు. ఈ కార్యక్రమాల పిఈటిలు, టీచర్స్ బృందం తదితరులు పాల్గొన్నారు



## రెబ్బెనలో ఎరువుల కోసం రైతుల ఇక్కట్లు పట్టించుకోని అధికారులు

ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)



ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో ఎరువుల కోసం రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు.శుక్రవారం మండలంలోని రైతు వేదిక కార్యాలయానికి రైతులు ఎరువుల కోసమని వస్తే అధికారులు తమను పట్టించుకోకుండా కార్యాలయానికి తాళాలు వేసి,కాలయాపన చేస్తూ ఎరువులు ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని, మండల కేంద్రానికి చెందిన రైతులు వాపోయారు. ప్రజాజ్యోతితో తమ సమస్యలను రైతులు ఈ సందర్భంగా మాట్లాడారు..గత రెండు నెలలుగా రేపురా మాపురా అంటూ తమను అధికారులు ముప్పుతిప్పలు పెడుతున్నారన్నారు.ఎరువుల కోసం తాము వచ్చినప్పుడు కాగితాల్లో నంబర్లు రాసి ఇస్తున్నారని,కార్యాలయానికి వచ్చి ఫోన్లు చేస్తే అవి పనిచేయడం, లేవడం లేదని తెలిపారు. తమను చూసి అధికారులు కావాలనే కార్యాలయానికి తాళాలు వేసి వెళ్తున్నారని ఆరోపించారు. యూరియా కోసమని రోజుల తరబడి రెండు నెలలుగా కార్యాలయం,అధికారుల చుట్టుపక్కల అత్యవసర పొలం పనులు వదిలేసి తిండి తిప్పలు లేకుండా తిరిగిన తమను అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

# క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుంది

మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య

జిల్లా లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



మంచిర్యాల, 29, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):

క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, యువత క్రీడల వైపు మరింతగా అడుగులు వేయాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య సూచించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లాలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. హాకీ మాంత్రికుడు, ఒలింపిక్ స్వర్ణ విజేత మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని .మంచిర్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో నేడు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య హాజరై, ప్రేరణాత్మకమైన ప్రసంగం చేశారు. జిల్లా క్రీడా అధికారి హనుమంత రెడ్డి మాట్లాడుతూ, "మేజర్ ధ్యాన్‌చంద్ కేవలం క్రీడాకారుడు మాత్రమే కాదని , క్రీడాస్ఫూర్తికి ప్రతీక. ఆయన జీవితం నుండి ప్రేరణ పొందుతూ యువత క్రీడలలో ముందుకు రావాలన్నారు. వివిధ విద్యాసంస్థలు, క్రీడా సంఘాలు, అధికార సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు దుర్గాప్రసాద్, పురుషోత్తమ్ నాయక్, జనార్ధన్, సంతోష్, సత్యనారాయణమూర్తి, కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి రామచందర్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి సుదాకర్, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమోహన్, ఎస్జిఎఫ్ కార్యదర్శి ఎం.డి. యాకూబ్, వివిధ అధికారులు పాల్గొన్నారు.

## గుర్తింపు సంఘం ఎన్నికల్లో సత్యపాల్ రావు ఘన విజయం

కాసిపేట ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం లోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ అదానీ కంపెనీ గుర్తింపు సంఘం ఎన్నికలు శుక్రవారం జరగగా 33 ఓట్ల మెజార్టీ తో కొక్కిరాల సత్యపాల్ రావు (చిట్టి బాబు )ఘన విజయం సాధించారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రత మధ్య పోలింగ్ కొనసాగగా మంత్రి గడ్డం వివేక్ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఎదురు దెబ్బ తగిలింది ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. కంపెనీలో మొత్తం 266 మంది కార్మికులు ఉండగా 256 మంది నేరుగా, 9 ఓట్లు సీల్డ్ కవర్ ఓటింగ్ ద్వారా ఓట్లు వేశారు. అనంతరం ఓట్లను లెక్కించారు. దీనిలో 9 ఓట్లు సీల్డ్ కవర్ ఓట్లు కావడంతో వాటిని లెక్కించలేదు. పోలైన 256 ఓట్లను లెక్కించారు. దీనిలో కొక్కిరాల సత్యపాల్ రావుకు 141 ఓట్లు , ప్రత్యర్థి అభ్యర్థి పూస్కూరి విక్రంరావు కు 108 ఓట్లు వచ్చాయి. మరో అభ్యర్థి తత్ర భీంరావు కు 6 ఓట్లు వచ్చాయి. ఒక ఓటు చెల్లని ఓటుగా నమోదైంది. 33 ఓట్ల మెజార్టీతో కొక్కిరాల సత్యపాల్ రావు ఘన విజయం సాధించారు.ఎన్నికల అనంతరం దేవాపూర్ లో సత్యపాల్ రావు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. సిమెంట్ కంపెనీ కార్మిక సంఘం ఎన్నికల్లో గడ్డం బ్రదర్స్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు నిలబెట్టిన అభ్యర్థి పూస్కూరి విక్రం రావు పై మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు సోదరుడు కొక్కిరాల సత్య పాల్ రావు గెలుపొందారు



# 104 ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

దుంపల రంజిత్ కుమార్ , సీఐటీయు జిల్లా కార్యదర్శి

మంచిర్యాల, 29, ఆగస్ట్, ( ప్రజాజ్యోతి ):




104 ఉద్యోగుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ కోరారు .తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్.సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు . అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు . ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో 104 ఉద్యోగులు 35 మంది అవుట్సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహిస్తున్నారని, వీరికి సదరు మహాలక్ష్మి ఏజెన్సి నిర్వాహకులు 2025 ఏప్రిల్ నుండి నేటి వరకు వేతనాలు చెల్లించలేదన్నారు .వేతనాలు ప్రతినెల సక్రమంగా రాకపోడంతో కుటుంబ పోషణకు, పిల్లల చదువులకు ఇంటి అద్దెలకు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు .17 సంవత్సరాలుగా పనులు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు . మమ్మల్ని అందరిని పర్మినెంట్ చేయాలని, ఔట్సోర్సింగ్ ఏజెన్సీ ని రద్దు చేసి ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లూరి దేవదాస్ సిఐటియు మండల కన్వీనర్, సుధాకర్ సిఐటియు నాయకులు మరియు 104 ఉద్యోగులు శ్రీనివాస్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఆధ్యాత్మిక గురువు సద్గురు పులాజి బాబా జన్మదిన వేడుకలు

మొదటిరోజు వేడుకలు ఘనంగా ప్రారంభం

అధికారికంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

జైనూర్, ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జై నూరు మండల కేంద్రంలోని పట్నాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పులాజి బాబా ఆధ్యాత్మిక ధ్యాన మార్గాలతో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల్లోని ప్రజలకు బోధిస్తూ ధ్యానం ద్వారా వేలాదిమంది ప్రజల జీవితాల్లో ఆధ్యాత్మిక మార్గాన్ని చూపించి ఎందరి జీవితాల్లో మార్పులు తెచ్చిన మహనీయుడు సద్గురు పులాజి బాబా. ప్రతి ఏడాది ఆగస్టు 31న సద్గురు పులాజి బాబా జన్మదిన మహోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతాయి కానీ ఈ ఏడాది ప్రభుత్వపరంగా అధికారికంగా జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఆయన చేసిన ఆధ్యాత్మిక ధ్యాన సేవలు ప్రభుత్వ దృష్టికి రావడంతో ప్రజాప్రతినిధులు ఎంపీ ఎమ్మెల్యేలు ఆయన సేవలను కొనియాడుతూ ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లడంతో బాబా జన్మదిన వేడుకలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం చేస్తున్నారు. ప్రతి ఏడాది బాబా జన్మదిన మహోత్సవ వేడుకలకు వందలాదిమంది భక్తులు తల్లి రావడం వేడుకల్లో పాల్గొనడం జరుగుతుంది. ఈ ఏడాది మండలంలోని పట్నాపూర్ సిద్దేశ్వర సంస్థాన్ లో ఈనెల 31న శ్రీశ్రీశ్రీ సద్గురు పరమహంస పులాజి బాబా101 వ జన్మదిన మహోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేడుకల ప్రారంభోత్సవం సందర్భంగా పులాజి బాబా సతీమణి ఇంగిలే దుర్వాతా బాయి చేతులు మీదుగా ధ్వజస్తంభానికి పూజలు చేసి ఆవిష్కరించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం ధ్యాన ధారణ గ్రంథ పూజకార్యక్రమంతోప్రారంభించారు.

వేడుకల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు ప్రముఖులు

ఈనెల 31న పట్నాపూర్ లోని సిద్దేశ్వర సంస్థాన్ లో నిర్వహించిన సద్గురు పులాజి బాబా జన్మదిన వేడుకలకు కమిటీ నిర్వాహకులు జిల్లా అధికారులకు ఎమ్మెల్యేలకు ప్రజాప్రతినిధులకు ఆహ్వాన పత్రాలు అందించారు. వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులతో కమిటీ నాయకులతో ప్రజాప్రతినిధులతో గత మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బాబా జన్మదిన వేడుకలపై సమీక్ష సమావేశం నిర్వహించి వేడుకలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు దీంతో అధికారులు బాబా జన్మదిన వేడుకలు ఏర్పాట్ల ను సిద్ధం చేస్తున్నారు. ఈ మొదటి రోజు ప్రారంభమైన ఈ వేడుకలలో జై నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాత్ రావు, సంస్థాన్ అధ్యక్షులు కేశవరావు గౌరవ అధ్యక్షులు వమాన్ మాలి సంఘం అద్యుక్షుడు శంకర్ భాగవంత్ రావు తాజా మాజీ సర్పంచ్ ఖందారే బాలాజీ, గ్రామ పెద్దలు రంగారావు, దాదా రావు గంగాధర్ కమిటీ కార్యదర్శి సుభాష్ దూక్రే, కమిటీ సభ్యులు, నాయకులు భక్తులుతదితరులు పాల్గొన్నారు.

## జనజాతీయ ఉన్నతి గ్రామీణ అభియాన్ శిక్షణ తరగతులు ప్రారంభం

కాగజ్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు ఎంపిడీఓ/బ్లాక్ నోడల్ అధికారి కోట ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ధర్తి ఆబా %-% జనజాతీయ ఉన్నతి గ్రామీణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.మొదటి రోజు జరిగిన ఈ కార్యక్రమంలో గొంది, మాలిని, రేగులగూడ, మారెపెల్లి గ్రామాల్లో పనిచేస్తున్న కార్యదర్శులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా బ్లాక్ మాస్టర్ ట్రైనర్ మహేష్, డిసిపిఓ, ప్రభాకర్ ఎంఈఓ, రవికుమార్ ఏఇ, వెంకటరమణ ఏపియం గార్లు శిక్షణ ఇచ్చారు. ఎంపిడీఓ కోట ప్రసాద్ మాట్లాడుతూ, పివిటిజి తెగల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం. ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు శతశాతం ఉండేలా చూడాలి. అలాగే మౌలిక వసతుల కోసం ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయాలి అని సూచించారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు కాటన్ సెర్చ్ కమ్యూనిటీ కాంట్రాక్ట్ కార్యక్రమం నిర్వహణ,

సైబర్ నేరాలపై అవగా హన కల్పించిన అనంత రం పత్తి చేనులో గుర్తు తెలియని పది లీటర్ల గుడుంబా 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసాం సిఐ సంతోష్ కుమార్

సరైన పాత్రలు లేని 36 ద్విచక్ర వాహనాలను తనిఖీచేసి కేసు నమోదు చేసాం ఎస్సై కమలాకర్



**సిర్పూర్ టౌన్: ఆగస్టు 30, ప్రజా జ్యోతి న్యూస్::-**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండ లంలోని లక్ష్మం పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు సిఐ సంతోష్ కుమార్ ఆధ్వర్యం లో ఎస్సై కమలాకర్ తో కలిసి పోలీస్ కాటన్ సెర్చ్ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. కాటన్ సెర్చ్ ప్రోగ్రాం లో గ్రామంలో తనఖీ చేపట్టి సరైన పత్రాలు లేని 36 ద్విచక్ర వాహనాలను పట్టుకొని కేసులు నమోదు చేశారు. అదేవిధంగా గ్రామంలోని అడవిలో ఉన్న పత్తి చేనులు గుర్తు తెలియ ని వారి 10 లీటర్ల గుడుం బా,500 లీటర్ల బెల్లం పాన కాన్ని ధ్వంసం చేశారు. అనంతరం సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ! సైబర్ నేరాల పట్ల తీసు కోవలసిన జాగ్రత్తలను గురించి సూచించారు. సెల్ ఫోన్ లకు ఏ విధమైన లింకులు వచ్చినా కూడా డౌన్లోడ్ చేసుకోకూడదని, అలాంటి నెంబర్లు ఏమైనా వస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ క్రైమ్ పట్ల జాగ్రత్తతో అప్ర మత్తంగా ఉండాలని, సూచించారు ఈ మధ్య కాలంలో పీఎం కిసాన్ యోజన,ఎస్బిఐ వివిధ బ్యాంకులకు సంబంధిం చిన లింకులతో మెసేజ్లు వస్తున్నాయని వాటిని డౌన్లోడ్ చేయకూడదని తెలియజేశారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చుల్లో పడి భారీ మొత్తంలో డబ్బులు పోగొట్టకూడదని అన్నారు. మోసపూరితమైన యాప్లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి క్రమక్రమాన తమ బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు కాజేస్తున్నారని ఈ మధ్యకాలంలో డిజిటల్ అరెస్టులు లాంటివి కూడా తిక్కవయ్యాలని తమ కుటుంబ సభ్యులలో ఒకరు ఆపదలో ఉన్నారని నేరం చేసి మాకు దొరికిపో యాడు మేం పోలీసుల మని కేసు నమోదు అవు తుందని ఇలాంటి భయ బ్రాంతులకు గురి చేస్తున్నా రని దీనికి కంగారు పడ కుండా వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి తాము తమురక్షించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిబెటాలియ న్ సిబ్బంది పాల్గొన్నారు..

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**కోల్ బెల్ట్ (ఆర్కేపీ) ఆగస్టు 29 (ప్రజాజ్యోతి):**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాలయానికి చెందిన చీపురుశెట్టి సతీష్ (40) 108 అంబులెన్స్ డ్రైవర్ ఒంటరి తనం భరించలేక మద్యానికి బానిసై శు క్రవారం తన నివాసంలో ఉరి వేసుకొని ఆత్మహత్యచేసుకున్నాడు .రామకృష్ణాపూర్ పట్టణ ఏ ఎస్ఐ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మృతుడు సతీష్ మూడు సంవత్సరాల నుండి భార్య పిల్లలు వేరువేరుగా ఉంటున్నారని ఒంటరితనం భరించలేక మద్యానికి బానిసై బెడ్ రూమ్ లో సీలింగ్ ఫ్యాన్ కు టవల్ తో ఉరి వేసుకొని



ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ఐ తెలిపారు.

# జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి



**జోరు వర్షంలోను ధర్నా**

**బకాయి వేతనాలు చెల్లించాలి**

**మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి**

**గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి**

**ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) యూనియన్ ఆధ్వర్యంలో జోరు వర్షంలోను ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం డిపిఓకి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మోరేశ్వర్, శ్రీకాంత్ ప్రజాజ్యోతితో మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు నిత్యం ప్రతినిత్యం పారిశుధ్యం మంచినీటి సరఫరా విద్యుత్ నిర్వహణ ట్రాక్టర్ నిర్వహణ హరితహారం వైకుంఠధామాలు పల్లె ప్రకృతి వనాలు తదితర ప్రభుత్వ పథకాలలో పనులను నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటువ్యాధులు అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యం కాపాడుతూ పంచాయతీ కార్మికులు సేవలందిస్తున్నారు. 2019లో మల్టీపర్పస్ వర్కర్ విధానం వచ్చిన తర్వాత అందరూ అనేక పనులు చేయాలనే నిబంధన వల్ల ఉద్యోగ భద్రత కోల్పోయి విద్యుత్ నిర్వహణ ట్రాక్టర్ నిర్వహణలో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు. ప్రతి నెల వేతనాలు రాని దుస్థితి ఉందని. స్వయంగా ముఖ్యమంత్రినే పంచాయతీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తానని ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థల లుకేటాయిస్తా మని ప్రతి సిబ్బందికి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తానని, మాట ఇచ్చి ఒక్క సంవత్సరం దాటిన ఇది కూడా అమలు గాని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటివరకు పోరాటాలు చేస్తే తప్ప వేతనాలు వచ్చే పరిస్థితి ఉంది కానీ జిల్లావ్యాప్తంగా గత మూడు నెలలుగా వేతనాలు బకాయిలు పడాయని,వేతనాలు రాక పంచాయతీ కార్మికులు అప్పుల పాలవుతున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల వేతనాలను గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు చేయాలని, వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని, పంచాయతీ సిబ్బందికి రెండో పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, పాత కేటగిరీలన్నింటినీ కొనసాగించాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలి. అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలి.పంచాయతీ సిబ్బంది ఉద్యోగ భద్రత రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు 15 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని. పంచాయతీ సిబ్బంది అందరినీ పర్మినెంట్ చేయాలని వేతనాలను పెంచాలని ఆన్లైన్లో నమోదు గాని వారి పేర్లను నమోదు చేయాలని. కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాల కేటాయించాలని. అనారోగ్యంగా మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని మరణించిన కార్మికుల దహన సంస్కారాలకు 10,000 కాకుండా 20,000 ఇవ్వాలని పండుగల సందర్భంగా పనిచేసే కార్మికులు ప్రమాదంలో మరణించిన కార్మికులను 20 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలని కోరుతూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వంపై డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనిల్ వసంత్ నాగేష్ విలాస్ సంతోష్ రాజు జైవాంత్ బాలు నాగేష్ సంజు యూనియన్ పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ లాభాలను వెల్లడించాలి - మేడిపల్లి సంపత్..



**మందమర్రి, ఆగస్టు 29 ( ప్రజాజ్యోతి ):**

ఏరియా జిఎం కార్యాలయం ముందు శుక్రవారం సాయంత్రం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేసి అనంతరం జిఎం దేవేందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ మాట్లాడుతూ 2024 - 25లో సింగరేణి సంస్థ పొందిన వాస్తవ లాభాలను ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో సింగరేణి యాజమాన్యం జాప్యం చేస్తుందని మండిపడ్డారు. సంస్థలో ఎన్నడు లేని విధంగా రాజకీయ జోక్యం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ జోక్యం వల్ల సింగరేణి సంస్థ మనుగడ ప్రశ్నార్ధకారంగా మారిందని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడం కావచ్చు కార్మిక హక్కులను కాపాడటంలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘం అలాగే ప్రాతినిధ్య సంఘలు ఐఎన్టియుసి విఫలమయ్యాయని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న యాజమాన్యానికి వంత కలుపుతు కాలక్షేపం చేస్తున్నారన్నారు. వాస్తవ లాభాలలో 35% వాటాను ప్రకటించాలని, కార్మికుల ఆదాయపన్ను రద్దు చేయాలని, అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డు కు వెళ్తున్న కార్మికులందరినీ అన్ఫిట్ చేయాలని, 24 నెల సర్వీస్ కాలపరిమితిని 36 నెలలకు పెంచాలని డిమాండ్ చేశారు. వేలంతో సంబంధం లేకుండా సింగరేణికి నూతన బొగ్గు గనులను కేటాయించాలని, సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన 43 వేల కోట్ల రూపాయల బకాయిలను కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు, మంత్రులు తక్షణమే ఇప్పించాలని డిమాండ్ చేశారు. మెడికల్, ట్రైనింగ్ పూర్తి చేసుకున్న డిపెండెంట్ లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని 35 సంవత్సరాల నుండి 40 ఏళ్ల వయసు పరిమితిని పెంచి యాజమాన్యం వారిలో పదోవ తరగతి పత్రాలు లేని వారిని విజిలెన్స్ కు పంపడం మానేసి వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా లోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఓపెన్ క్యాస్ట్ తో భూ నిర్వాసితుల జీవితాలతో చెలగాటం?



**నస్పూర్ ఆగస్టు 29(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల కార్పొరేషన్ నస్పూర్ పరిధిలో సింగపూర్,తాళ్లపల్లి రజకుల సమస్యలు ఏళ్ళు గడిచిపోయిన నేటికీ యాజమాన్యం పట్టించుకున్న పాపానపోలేదు.సింగరేణి సంస్థ భూ నిర్వసితులకు అవసరం నిమిత్తం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చింది.కానీ నేటికీ కొన్ని సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడం మూలంగా రజకుల బ్రతుకులు రోడ్డు పాలుఅయ్యాయి.గతంలో ప్రభుత్వం రజకుల కోసం దోబీ ఘాట్ నిర్మించగ వాటిని సింగరేణి సంస్థ కూల్చివేసింది.రెండు గ్రామాల రజకుల భూములను ఓపెన్ క్యాస్ట్ ఏర్పాటు కు తీసుకున్నారు. ఇప్పటికీ కొంతమంది ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సహాయం అందని అభాగ్యులు ఉండడం బాధకరం. సింగపూర్ లోని దోబిఘాట్ ను ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే అధికారులు కూల్చివేయడం జరిగింది.

# నంబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలి





ఆసిఫాబాద్, ఆగస్టు 29 (ప్రజాజ్యోతి)

ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం నంబాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అవస్థలతో కొట్టుమిట్టాడుతుందని తెలుస్తుంది.జిల్లాలో రెండురోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. పాఠశాలలో వర్షపునీరు పడుతున్న ఎవరు పట్టించుకోకుండా వదిలేసి నట్లు తెలుస్తుంది. పాఠశాలలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తరగతి గదుల్లో విద్యను నేర్చుకుంటున్న సమయంలో వర్షాలు పాఠశాలలో పడుతూ.. ఉరుస్తున్నాయని పలువురు పిల్లల తల్లిదండ్రులు,పిల్లలు ఆరోపించారు. దీంతో పిల్లలు చదువుకునేందుకు తీవ్రస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.నున్నటి నెల బండలపై పిల్లలు చేరిన వర్షపునీరులో కాలు జారీ పడిపోయే ప్రమాదవు పొంచి లేకపోలేదని ఈ సంఘటన చెప్పకనే చెబుతోంది.పాఠశాలలో కొంతవరకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాఠశాల స్థితిగతులు చెబుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలలో తగిన సౌకర్యాలు కల్పించాలని, ప్రధాన ఉపాధ్యాయుడు పురుషోత్తం కోరారు.పాఠశాలలో బోర్ వెల్ వేయించాలని కోరారు.మరో సంచికలో ప్రత్యేక కథనంలో మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# వాంకిడి ఇసుక బకాసురులు పాత్రికేయులకు బెదిరింపులు

ఆసిఫాబాద్, క్రైం ప్రతినిధి (ప్రజాజ్యోతి) ఆగస్టు 29

ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలో పెట్రేగి పోతున్న ఇసుక బకాసురులను ప్రజాజ్యోతి పత్రికలో కథనం రాగ మండలంలో ఇసుక బకాసురుల్లో గుబులు మొదలైంది. దీంతో వార్త రాసిన విలేఖరికి ఫోన్ చేసి భయభ్రాంతులకు గురిచేసినట్లు సదరు విలేఖరి వాపోయారు. అవినీతి అక్రమాలపై వార్తలు రాసే పాత్రికేయులపై అక్రమార్కుల ఆగడాలకు అధికారులు చెక్కు పెట్టాలని కోరారు. నిజాన్ని నిర్భయంగా రాసే పాత్రికేయులకు రక్షణ చర్యలు కల్పించాలని కోరారు.దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇసుక బకాసురుల మాఫియా ఆగడాలను అరికట్టే బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని వారి వాయిస్ తోనే ఇసుక బకాసురుల ఆటలు ఇక సాగేనా.. వారి ఆగడాలకు చెక్ పడేనా..అనేది మరో సంచికలో.

# క్రీడలు ఆరోగ్యం మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



కాసిపేట ఆగస్టు 29 (ప్రజా జ్యోతి)

క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శరీర దృఢత్వంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని ధర్మారావుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్. సుధాకర్ నాయక్ అన్నారు శుక్రవారం పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, మాతృభాషా దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో భాగమని అన్నారు. అలాగే మాతృ భాషని బ్రతికించాలని, ఇతర భాషలతో పోల్చలేని కమ్మనైన అమ్మ భాష మన తెలుగు అని అన్నారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్ చంద్ గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాలలు వేసి, వారి విశిష్ట సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీఏ చెక్ పోస్ట్ సేవలు వినియో గించుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 29, (ప్రజా జ్యోతి)

రవాణా శాఖ ఆధ్వర్యంలో ని ర్వహిస్తున్న ఆర్టీఏ చెక్ పోస్టు సేవలను వినియోగించుకోవా లని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ర వాణా శాఖ తెలంగాణపౌరులు ఆర్ టి ఎ చెక్‌పోస్ట్ సేవలను ఆన్‌లైన్ ద్వారా మా వెబ్‌సైట్ %ఎుఎ్‌.తీుఅంజూ.శీతీ.వశ్రీుఅస్త్రుఅు.న్రశీజ.అఅ% ద్వారా పొందవచ్చు అని తెలిపారు.ఆ వెబ్‌సైట్‌లో ఆన్ లైన్ సర్వీసెస్ పై క్లిక్ చేసి, చెక్‌పోస్ట్‌లో అంద జేయబడు తున్న అన్ని సేవలను పొంద వచ్చు అని పేర్కొన్నారు. అం దించబడుతున్న సేవలు టెంప రరీ పర్మిట్, వాలంటరీ టాక్స్, స్పెషల్ పర్మిట్ తదితర సేవలు అందించ బడుతాయని పేర్కొ న్నారు.



# పెండింగ్ ధరకాస్తులను పరిశీ లించి త్వరితగతిన రుణాలు అందజేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 29, (ప్రజా జ్యోతి)

పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల ను మరోసారి పరిశీలించి రు ణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదే శించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం డీసీసీ సమావేశం నిర్వహించారు. జి ల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్ష తన



బ్యాంకుల వారీగా పీ ఎం ఎఫ్ ఎం ఈ, పీఎంఈజీపి, ఎన్ ఎల్ ఏం, పిఎం విశ్వకర్మ, కామ న్ ఇంట్రెస్ట్ గ్రూప్ (సిఐజి) పథ కాల పురోగతిని అడిగి తెలు సుకున్నారు. అగ్రికల్చర్ సెక్టర్ (క్రాప్ లోన్, అగ్రిటర్మ్‌లోన్,అగ్రి ఇన్ఫ్రా, అగ్రి అన్సిలయరీ) కు సంబంధించి 1079.22 కోట్లు మొదటి త్రైమాసిక కాలంలో మంజూరు చేసినట్లు తెలిపా రు. క్షేత్రస్థాయిలో పూర్తయిన యూనిట్ల వివరాలను తెలుసు




కున్నారు. పెండింగ్ లో ఉన్న యూనిట్లకు గల కారణాలు బ్యాంకులవారీగా కలెక్టర్ అడి గి తెలుసుకున్నారు. వెంటనే పెండింగ్ లో ఉన్న యూనిట్ల సమస్యలను సత్వరమే పరి ష్కరించి, రుణాలు మంజూరు చేయాలన్నారు. ఫుడ్ ప్రాసెసిం గ్ యూనిట్స్ లో కొత్త తరహా లోన్లు ఇవ్వాలన్నారు. జొన్నలు అధికంగా లభిస్తాయి కాబట్టి జొన్నలతో తయారయ్యే యూ నిట్ ఏర్పాటు పై దృష్టి పెట్టాల న్నారు. మహిళా సంఘాలను స్వయం ఉపాధి దిశగా ప్రోత్స హించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ట్రైని కలెక్టర్ సలోని చాబ్ర, ఆర్బిఐ ఎల్డిఓ ఎస్ రా ములు, ఎల్డిఎం ఉత్పల్ కుమా ర్ దామ్, ఇండస్ట్రియల్ జిఎం పద్మభూషణ రాజు, డిఆర్డిఓ రాథోడ్ రవీందర్, డీఎంసీ శ్రీని వాస్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి మనోహర్, జిల్లా అగ్రి కల్చర్ ఆఫీసర్ శ్రీధర్, నాబార్డ్ అధికారులు, జిల్లా అధికారు లు, బ్యాంకు మేనేజర్స్, సిఎఫ్ ఎల్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

# వరదలతో ముధోల్ నియోజక వర్గానికి భారీ నష్టం

## నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

## అసెంబ్లీలో వరద నష్టం పై ప్ర స్తావిస్తా

## ఎమ్మెల్యే రామారావు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 29, (ప్రజా జ్యోతి)**

భారీ వర్షాలతో ముధోల్ నియో జకవర్గంలో భారీ నష్టం జరిగిందని, ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ డిమాండ్ చేశారు. శుక్రవారం నియోజక వర్గంలోని పలు గ్రామాల్లో వర ద ప్రభావిత ప్రాంతాల్లో ఆయ న పర్యటించారు.ఈ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ప్రారం భం కానున్న నేపథ్యంలో వర ద నష్టం పైనే మాట్లాడనున్న ట్లు చెప్పారు. పంటలు పెద్ద మొత్తంలో దెబ్బతిన్నాయని రైతాంగానికి











తక్షణ పరిహారం ప్రభుత్వం అందించేలా మంత్రు లను, రాష్ట్ర ముఖ్యమంత్రి కి విన్నవిస్తానన్నారు. నివేదికల ను ప్రభుత్వానికి సమర్పిస్తాన ని, రోడ్లు, జనావాసాలు దెబ్బ తినడంతో పేదలు ఇబ్బందు లు పడ్డారన్నారు. వీరికి సహా యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

# ఫైల్వాన్ గణేశునికి ఘనంగా పూజలు

**. హైదరాబాదు )**

ఆదిత్య ఫిట్నెస్ సెంటర్లో ప్రతిష్టించిన గణనాథునికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు నిబడంగ్పేట్ ఆదిత్య ఫిట్నెస్ సెంటర్ ఫైల్వాన్ గణేష్ ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించారు. జిం యజమాన్యం అరుణ్ కటకం ప్రముఖ ఆటగాడు కబాడీ ప్లేయర్ విజయ్ అడిగం తదితర జిం మెంబెర్స్ %ష్ట్ర%పాలుగోన్నారు.అరుణ్ కటకం శనివారం 30-08-2025 మధ్యాహ్నం 12:30%జూఎ% కు అన్నదానం కార్యక్రమం జరుపుటకు నిర్ణయించారు. కావున కాలనీవాసులు భక్తులు అన్నదానం కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ మహారాజు భక్తి పాత్రులు కాగలరని కోరుతున్నాము.

# నష్టం అపారం.. సర్వేలో అధికారులు

## తెలంగాణలో 2 లక్షల 20 వేల ఎకరాల్లో పంట నష్టం

## ఆదిలాబాద్ జిల్లాలో 21,276 ఎకరాలలో పంట నష్టం

**ఆదిలాబాద్ బ్యూరో, ఆగష్టు 29, (ప్రజా జ్యోతి)**

తెలంగాణలో గత మూడు రో జులుగా అత్యంత భారీ వర్షా లు పడుతున్నాయి. గత మూ డు రోజులుగా మెదక్, కామా రెడ్డి, ఆదిలాబాద్, నిజామాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు ప డుతున్నాయి. జనజీవనం అ స్తవ్యవస్థమయ్యింది. వాగులు వంకలు పొంగి పొర్లుతున్నా యి. చెరువులు తెగి పోతున్నా యి. ఊర్లకు ఊర్లు మునిగి పో యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయాయి. రోడ్లు కొ ట్టుకుపోయాయి. వేలాది ఎక రాల్లో పంట నష్టపోయింది. రై తులు తీవ్రంగా నష్టపోయారు.

భారీ వర్షాల కారణంగా పంట నష్టాలపై ఆగస్టు 29న ప్రభు త్వ వాతావరణ శాఖ ప్రాథమి క నివేదిక విడుదల చేసింది. ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలు రాష్ట్ర వ్యాప్తంగా పం టలకు తీవ్ర నష్టం కలిగించా యని తెలిపింది. వ్యవసాయ శాఖ విడుదల చేసిన ప్రాథమిక నివేదిక ప్రకారం మొత్తం 28 జి ల్లాల్లో 2 లక్షల 20 వేల443 ఎ కరాల్లో పంటలు దెబ్బతిన్నా యని పేర్కొంది. రాష్ట్ర వ్యా ప్తంగా లక్షా 43 వేల 304 మం ది రైతులు నష్టపోయారని వ్య వసాయశాఖ అంచనా వేసిం ది. అత్యధికంగా కామారెడ్డి, మెదక్, ఆదిలాబాద్, నిజామా బాద్ జిల్లాల్లో పంటల నష్టం ఎ క్కువగా నమోదైంది. కామారె డ్డి జిల్లాలోనే 77 వేల394 ఎక రాల పంటలు దెబ్బతిన్నాయి. మెదక్ జిల్లాలో 23 వేల169 ఎ కరాలు, ఆదిలాబాద్‌లో 21 వే ల276 ఎకరాలు, నిజామాబా ద్‌లో 18 వేల 417 ఎకరాలు, కొమురం భీం ఆసిఫాబాద్ జి ల్లాలో 15 వేల 317 ఎకరాల్లో పంటలు నష్టపోయాయి.ఆ తర్వాత అత్యధికంగా నష్ట పో యిన జిల్లాల్లో మంచిర్యాల, ఖ మ్మం, నిర్మల్, సూర్యపేట, సిద్ది పేట సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, గద్వాల, పెద్ద పల్లి, వనపర్తి, భూపాలపల్లి, మహబూబ్ నగర్ , ములుగు, సిరిసిల్లా, నాగర్ కర్నూల్, న ల్గొండ, జగిత్యాల రంగారెడ్డి, కరీంనగర్, మేడ్చల్, జనగాం, యాదాద్రి భువనగిరి జిల్లాలు ఉన్నాయి.జిల్లాల వారీగా చూ స్తే వరి పంట అత్యధికంగా దె బ్బతింది. మొత్తం 1.09 లక్షల ఎకరాలు వరి నీట మునిగింది. పత్తి 60 వేల ఎకరాలు నష్టం చవిచూసింది. మెక్కజొన్న 16 వేల ఎకరాలు, వేరుశనగ 20 వేల 900 ఎకరాల్లో దెబ్బతింది. సోయాబీన్, టమాట, మిర్చి, మినుములు, ఇతర హార్టికల్చ ర్ పంటలు కూడా గణనీయం గా దెబ్బతిన్నాయని తెలిపింది.

